క్లుప్తంగా

బీజేపీ రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికి చోటు


కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి


శ్రీరామోజు షణ్ముఖ

నల్లగొండ టూటౌన్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కొత్తగా ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నుంచి ఇద్దరికి చోటు దక్కింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, శ్రీరామోజు షణ్ముఖను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్న రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

జీపుజాతాను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : ఈ నెల 24న అంగన్‌వాడీ ఉద్యోగులు జీపుజాతాలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గొల్లగూడలో జీపుజాతా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నరసింహ, ఆర్.మంజుల, కే.విజయలక్ష్మి, వి.రజిత, సీహెచ్ భారతి, ముంతాజ్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

రామగిరి(నల్లగొండ) : మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి ఉన్న బిల్లులు, గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కిన్నెర సైదమ్మ, పోలగాని యాదమ్మ, రూతమ్మ, రేణుకా, సత్తమ్మ, వెంకటమ్మ, ఇందిరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ జిల్లా ఉత్తమ అవార్డు అందజేత


అవార్డు అందుకుంటున్న బూర్గు సైదులు

కట్టంగూర్ : మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన బూర్గు సైదులు జిల్లా ఆరోగ్యశ్రీ ఉత్తమ అవార్డుకు ఎన్నికయ్యారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నల్లగొండలో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆరోగ్యమిత్ర సైదులుకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సైదులును కట్టంగూర్ వైద్యాధికారి శ్వేత, సిబ్బంది అభినందించారు.

గ్రంథాలయం పరిశీలన

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహణ తీరును గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయంలోని పలు సమస్యలను పరిష్కరించాలని, వసతులు కల్పించాలని కోరుతూ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డికి గుండ్రాంపల్లి గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి లక్ష్మణాచారి, బీమిడి చినవెంకట్‌రెడ్డి బొడిగె బాలరాజు, బత్తుల నర్సింహ, గోపగోని శ్రీనివాస్, ప్రభాకర్, నర్సింహాచారి, నడిగోడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్తదాతలకు సత్కారం


రక్తదాతలను సన్మానిస్తున్న వైద్య బృందం

నార్కట్‌పల్లి : రెండేళ్లుగా అత్యవసర సమయంలో సుమారు 1100 మందికి రక్తదానం చేసిన పంజాల శశికుమార్ అండ్ టీంను బుధవారం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి వైద్య బృందం ఘనంగా సత్కరించింది. శశికుమార్ ఔదార్యాన్ని బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ శ్రీ గుర్తించి కామినేని ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ శృతి మోహన్తి దృష్టికి తీసుకెళ్లడంతో బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా శశికుమార్‌ను సత్కరించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్‌బాబు, అడ్మినిస్ట్రేటివ్ వాయిస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారావు, అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ రోహిత్, రక్తదాతలు శ్రీకాంత్, భరత్, సంజు, శివ, అనిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవ కరపత్రం ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని చిన వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు నాగులవల్లి శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం యోగా గురువులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ట్రస్ట్ కార్యదర్శి జెల్లెల వెంకట్‌యాదవ్, యోగా గురువులు కరుణాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జ్యోతి, తులసి, శంకరయ్య, శివ, భజరంగ్, వెంకటేశ్వర్లు, పగడాల వెంకటేశ్వర్లు, కోట్ల సైదులు, హైమావతి, చందా జగదీశ్వర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం


మర్రిగూడ : సమావేశంలో మాట్లాడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల


చిట్యాల : న్యూట్రిషన్ కిట్ అందిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న నల్లగొండ, నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలు, కంచర్ల, చిరుమర్తి, కూసుకుంట్ల

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మర్రిగూడ సీహెచ్‌సీలో నియోజకవర్గ స్థాయి వైద్యారోగ్య దినోత్సవాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు, ఆస్పత్రిలో డెలివరి అయిన బాలింతలకు కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.9లక్షల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తాగునీటి కోసం మిషన్ భగీరథ, సాగునీటి కోసం ప్రాజెక్టులను ప్రారంభించి ఫ్లోరైడ్‌కు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌తోపాటు రైతుబంధు, రైతుబీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆరోగ్య బడ్జెట్ రూ.12,364 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. ఆస్పత్రుల అప్‌గ్రేడ్, నిర్మాణానికి రూ.1,783 కోట్లు, న్యూట్రీ షన్ కిట్లకు రూ.200 కోట్లు, కేసీఆర్ కిట్లకు రూ.300 కోట్లు, కంటి వెలుగు కార్యక్రమానికి రూ.26 కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో పలు వీధుల్లో ఎమ్మెల్యే పర్యటించి మురుగు కాల్వలను, సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని తూర్పుతండాకు రోడ్డు నిర్మాణంతోపాటు నీటి సౌకర్యం కల్పించాలని తండా వాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, ఎడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, వైద్యులు రాజేష్, దీపక్, తరుణ్, సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు

చిట్యాల : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాలలో బుధవారం నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి వైద్య ఆరోగ్య దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ అవసరమైన అన్నిరకాల వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడంతోపాటు పలు ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసి మౌలిక వసతులు కల్పించిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను అందించంతోపాటు ఆపరేషన్లు చేసేందుకు వైద్య సిబ్బందిని ప్రభుత్వం నియమించిందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందన్నారు. కేసీఆర్ కిట్, పోషకాహార కిట్, కంటి వెలుగు, ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలను అందించేవిధంగా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యాధికారులకు జ్ఞాపికలను, గర్భిణులకు న్యూట్రీషన్ కిట్‌లను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారులు జమీర్ పరిపూర్ణాచారి, ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఎంపీపీలు కొలను సునిత, సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, మాదగోని ధనలక్ష్మి, చిట్యాల, మునిపంపుల, అక్కెనపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు కిరణ్‌కుమార్, అశ్వినికుమార్, శ్రీనివాస్, ఎంపీడీఓ బి.లాజర్, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

నల్లగొండ టౌన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చు తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

కనగల్ : వైద్యరంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.1.56 కోట్ల నిధులతో నిర్మించే పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ వరూధుని స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్య, ఎంపీటీసీ పాలకూరి సైదులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

కనగల్ ఎస్ఐకి సన్మానం

రెండు సంవత్సరాలుగా కనగల్ ఎస్ఐగా పనిచేసి నల్లగొండ వీఆర్‌కు అటాచ్ అయిన ఎస్ఐ ఉప్పు నగేష్‌ను బుధవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాషా, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న కమిషనర్ కేవీ. రమణాచారి

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న పట్టణ ప్రగతి దినోత్సవాన్ని అధికారులు, సిబ్బంది అందరు కలిసి జయప్రదం చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి దినోత్సవంపై వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న పట్టణ ప్రగతి దినోత్సవాన్ని పెద్ద గడియారం సెంటర్‌లోని కళాభారతి స్థలంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్జీ కాలేజీలో ఉదయం 8 గంటలకు రంగోలి పోటీలు ఉంటాయని, ఆ తరువాత అక్కడి నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రగతి దినోత్సవానికి ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ


వివేక్ రాయ్

రామగిరి(నల్లగొండ) : నీట్ ఫలితాల్లో నల్లగొండ ఎస్ఆర్ క్యాంపస్ విద్యార్థి ఆలిండియా ర్యాంకు సాధించాడు. మంగళవారం విడుదలైన నీట్ ఫలితాల్లో కళాశాలకు చెందిన వివేక్ రాయ్ ఆలిండియా స్థాయిలో 257వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఏపీ ఎంసెట్ ఫలితాల్లో 134వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, ఏఓ సరితారెడ్డిలు విద్యార్థి వివేక్‌రాయ్‌ను అభినందించారు.

'జాస్త్రిత' అకాడమీ విద్యార్థుల ప్రతిభ


మాన్వితాదాస్


మాన్యతాదాస్


హూరియా తంకిన్

నల్లగొండ : జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని జాస్త్రిత అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మాన్వితాదాస్ 600, మాన్యతాదాస్ 529, హూరియా తంకిన్ 518, అదిబ తెహ్రీన్ 460, వినతి 457, షీమాఖాన్ 442, ఇఫ్రాజాఫర్ 426, రేణుక, పల్లవి 420, సునైనా తబస్సుమ్ 402 మార్కులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం అభినందించింది.

'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ


అక్షిత 570 మార్కులు


ఆర్. దినేష్ 547 మార్కులు

నీట్ ఫలితాల్లో పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన అక్షిత 570, దినేష్ 547, మహేష్ 434, రేవతి 430, నస్రీన్ 430, శ్రీలేఖ 426, సందీప్‌కుమార్‌రాజు 426, ఎం. సంతోష్ 421, ఎస్ కీర్తన 417, పి. కీర్తన 394, దివ్య 386 మార్కులను సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని చైర్మన్ చంద కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేంద్రబాబు, శశిధర్‌రావు, చంద శ్రీనివాస్, పైళ్ల రమేష్‌రెడ్డి అభినందించారు.

ప్రతిభ చాటిన శ్రీవేదాంత కళాశాల విద్యార్థులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని రామగిరిలో ఉన్న శ్రీవేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో శ్రావ్య 462 మార్కులు, బైపీసీ విభాగంలో మనిషా 421, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గణేశ్ 973మార్కులు, బైపీసీ విభాగంలో శ్వేత 946 మార్కులు సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారు. అంతేకాకుండా ఎంసెట్, ఐఐటీ, మెడిసిన్ తదితర పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు.

'ఆస్పత్రిని సీజ్ చేయాలి'

నల్లగొండ టౌన్ : ఆపరేషన్ చేసి కడుపులో వస్త్రాన్ని మరిచిపోయిన పట్టణంలోని డాక్టర్ కాలనీలో గల ప్రైవేటు ఆస్పత్రిని వెంటనే సీజ్ చేయాలని మునుగోడుకు చెందిన వసంత అనే బాధితురాలి బంధువులు డిమాండ్ చేశారు. బుధవారం బాధితురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వసంత అనే మహిళకు సంవత్సరం క్రితం డాక్టర్స్ కాలనీలోని ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించారు. ఆ సమయంలో డాక్టర్లు కడుపులో వస్త్రాన్ని మరిచి కుట్లు వేసినట్లు తెలిపారు. సంవత్సరం కాలంగా ఆమె తీవ్ర కడుపునొప్పితో బాధపడుతుండడంతో హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రిలో చేర్పించారు. స్కానింగ్ చేయడంతో కడుపులో వస్త్రం ఉన్నట్లు గుర్తించి తొలగించారు. నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసిన ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి బంధువులు డిమాండ్ చేశారు.

కలెక్టర్‌కు వినతి

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లిలోని అంగడి స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతూ రాష్ట్రీయ శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాస్‌చారి బుధవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిని కలిసిన వినతి పత్రం అందజేశారు. నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీకి ఆనుకొని 2840 గజాల స్థలం ఉందని, ఎన్నో దశాబ్దాలుగా కూరగాయలు అంగడి నిర్వహిస్తూ గ్రామపంచాయతీవారు ఆదాయాన్ని పొందుతున్నారని, ఇప్పుడు ఆ భూమిలో కొంతమంది అక్రమ కట్టడాలు నిర్మించి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వివరించారు.

నేడు దేవస్థానం కౌలు భూములకు వేలం

కనగల్ : ఎం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని హాలియా మండలం మారెపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన కౌలు భూములకు గురువారం నుంచి వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి, చైర్మన్ మట్టపల్లి వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా రూ.10వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. మొత్తం 189 ఎకరాల భూమికి సంబంధించి 70 ప్లాట్లకు వేలం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ వేలం కనగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తామన్నారు.

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

కట్టంగూర్ : కల్తీ విత్తనాలు అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రీజనల్ రింగు రోడ్డులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు భువనగిరి కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తుండగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూకల సుధాకర్‌రెడ్డి, నాయకులు పాదూరి వెంకట్‌రెడ్డి, కోమటి భాస్కర్, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి


కేతేపల్లి : సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : ప్రాచీన చరిత్ర కలిగిన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో 65 నంబరు జాతీయ రహదారి నుంచి మల్లన్నగుట్టపైకి నిర్మించనున్న శ్రీపచ్చల పార్వతి సోమేశ్వరస్వామి ఆలయం వద్దకు వెళ్లేందుకు రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. 500 సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన ఆలయ విశిష్టతను మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి, ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మోడల్ టెంపుల్ తరహాలో నూతనంగా నిర్మించనున్న ఆలయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయించి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కేతేపల్లి జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలతసురేష్, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, కోట వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, మాజీ చైర్మన్ జి.సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాశం లలితప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణరెడ్డి, దర్శనం లింగయ్య, బొజ్జ అరవింద్, కుభం పవన్, దండెంపల్లి శ్రీను, కానుగు బాలు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

నార్కట్‌పల్లి : బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని మాధవ యడవల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడీబీఐ బ్యాంకును బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బ్యాంకు సీజీఎం శరత్‌కుమార్, డిప్యూటీ జోనల్ హెడ్ వాసుదేవ్, రీజినల్ హెడ్ హఫీమ్, బ్యాంకు మేనేజర్ వేముల నాగరాజు, స్థానిక సర్పంచ్ స్రవంతి, బ్యాంకు సిబ్బంది రవీందర్, చందు, రుద్ర, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివన్నగూడంలో నర్సిరెడ్డిగూడకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, సుధాకర్‌రావు, సిద్ధపురం జంగయ్య, మాదగోని కృష్ణయ్య, కొట్టం శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు ఎర్రని అనిత అలెగ్జాండర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ, చిట్యాల రంగారెడ్డి, సాగర్, జగత్‌రెడ్డి, నర్సింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భట్టికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు


మునుగోడు : భట్టి విక్రమార్కకు జ్ఞాపిక అందజేస్తున్న పున్న కైలాస్ నేత

మునుగోడు : సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర బుధవారం కనగల్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు టీపీసీసీ కార్యదర్శి పున్న కైలాస్ నేత ఘన స్వాగతం పలికి జ్ఞాపిక అందజేశారు.

భట్టి విక్రమార్కకు వినతి

కనగల్ : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ బుధవారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. ఆయన వెంట బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

ఉచితంగా చీరల పంపిణీ

శాలిగౌరారం: జాతీయ మానవ హక్కుల కౌన్సిల్(ఎన్‌హెచ్‌ఆర్సీ) ఆధ్వర్యంలో మండలంలోని ఎన్జీ కొత్తపల్లి గ్రామంలో బుధవారం మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వీపూరి పరాంకుశం తన కుమార్తె దివంగత విద్యాభారతి, గ్రామానికి చెందిన గడ్డం రాంరెడ్డి, కట్టగూరు మోహన్‌రెడ్డి, బూడిద ముత్తమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో 80 మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఎంపీపీ గంట లక్ష్మమ్మ, ఎస్ఐ సతీష్, సర్పంచ్ ఓగోటి మల్లమ్మ, ఎన్‌హెచ్‌ఆర్సీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎస్‌కె మోదిన్‌పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్, ఉమ్మడి జిల్లా మహిళా విభాగం చైర్మన్ స్వప్న, జిల్లా ప్రతినిధులు వెంకన్న, కర్ణాకర్, సునిత, మండల కన్వీనర్ వీపూరి పరాంకుశం, కమిటీ అధ్యక్షుడు అల్లే రాములు, ప్రధాన కార్యదర్శి సిలివేరి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి డాక్టరేట్

నల్లగొండ : పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ సయ్యద్ జానీపాష డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్ విద్యాసాగర్ అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో సమర్పించిన థిసిస్ అంతిమ్ దో దశకోంకే హిందీ ఔర్ తెలుగు కహానీ కారోంకి కహనియోం క తులనాత్మక్ అధ్యయన్ అనే అంశంపై డాక్టరేట్ అవార్డు లభించింది. జానీ పాష శాలిగౌరారం మండలం తిరుమలరాయిని గూడెంలో జన్మించారు.

నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ పురుషోత్తం

కేతేపల్లి : రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని వ్యవసాయ సాగు చేపట్టాలని కేతేపల్లి ఏఓ బి.పురుషోత్తం అన్నారు. కేతేపల్లిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఒకే కంపెనీకి సంబంధించిన పత్తి విత్తనాలు కాకుండా సాగు విస్తీర్ణాన్ని బట్టి రెండు మూడు రకాల విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తీసుకుని భద్రపర్చుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విత్తనాలను విక్రయించినట్లయితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి విత్తనాలను రైతులు పొడి దుక్కిలో వేయవద్దని, 60 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : ఈ నెల 30న హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా నుంచి భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు కత్తుల తులసీదాస్, జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పి.రమేష్, నక్క కృష్ణ, జన్నపాల రమేష్, ముదిగొండ యల్లేష్, మొండికత్తి అశోక్, చింత సైదులు, యాదయ్య, బొజ్జ ఏసు, కొమ్ముగిరి తదితరులు పాల్గొన్నారు.

లక్కీ డ్రాలో ఎద్దులు అందజేత

మునుగోడు : మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కంభంపాటి వెంకటయ్య అనే రైతుకు ప్రభాత్ పత్తి విత్తనాల కంపెనీ యాజమాన్యం ఉచితంగా లక్ష రూపాయల విలువ గల ఎద్దులను బుధవారం అందజేశారు. ఆ కంపెనీ యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా తమ పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల పేర్లను లక్కీడ్రా తీసి 8 మందిని ఎంపిక చేసింది. అందులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెంకటయ్యకు లక్కీ డ్రా వరించింది. ఆ ఎద్దులను కంపెనీ ప్రతినిధి కె. రాజుతోపాటు డీలర్స్ పోలగోని స్వామి గౌడ్, బొడ్డుపల్లి రమేష్‌ల చేతుమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి వెంకన్న, టేకుమెట్ల యాతయ్య, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎద్దులను అందజేస్తున్న కంపెనీ సిబ్బంది

ఆలయంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పూజలు


పూజలో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర శివారులో గల స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బుధవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుంచి ఆలయానికి వచ్చేందుకు ఎంపీ నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు శేఖర్, సర్పంచ్‌లు మాదాసు చంద్రశేఖర్, కొమ్మనబోయిన మల్లేష్, ఎంపీటీసీలు భాగ్యమ్మ లింగారెడ్డి, కనకయ్య, భూపాల్‌రెడ్డి, పరమేష్, సైదులు, దేవకమ్మ, సత్యానారాయణరెడ్డి, అంజిరెడ్డి, శేఖర్, బండ అంజిరెడ్డి, శరత్, భరత్, శ్రీనివాస్, పరశురాములు, ప్రసాద్, స్వామి, గణేష్, రూప స్వామి, శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కనగల్ : మండలంలోని ఇస్లాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీబీఎస్ఈ పర్మిషన్ లేని పాఠశాలలో పిల్లలను చేర్పించవద్దన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. నవీన్‌రెడ్డి, అజయ్, పాష, కళ్యాణ్ తదితరులున్నారు.